క్లుప్తంగా

సారాతో ఒకరి అరెస్టు



సారాతో పట్టుబడిన వ్యక్తి

కొయ్యూరు: సారా తయారీదారులపై కఠినంగా వ్యవహరిస్తామని సీఐ స్వామినాయుడు, ఎస్‌ఐ రాజారావు స్పష్టం చేశారు. రాజేంద్ర పాలెం పంచాయతీ సూరేంద్రపాలెంలో శుక్రవారం దాడులు నిర్వహించి, ఐదు లీటర్ల సారా కలిగి ఉన్న పాటి పెంటయ్యను అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా ఎవరు తయారు చేసినా విక్రయించినా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా సారా, గంజాయి లాంటివి తరలించినా లేదా పండించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



తాగునీటి పనులు చేపట్టిన సర్పంచ్, నేతలు

గూడెంకొత్తవీధి: మండలంలోని పెదవలసలోని అరకు ఎంపీ నిధులతో బోరు నిర్మాణ పనులకు సర్పంచ్ వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో పనులకు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీ మాధవి నిధులతో పనులు ప్రారంభించినట్టు చెప్పారు. కన్వీనర్ రామారావు, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిమూర్తులు, వార్డు సభ్యులు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీ మాధవికి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న ఎంఈవో, సిబ్బంది

గంగవరం : ప్రతీ పాఠశాలలో విరివిగా మొక్కలను నాటాలని ఎంఈవో -2 టి.మల్లేశ్వరరావు అన్నారు.స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో పలు పండ్ల మొక్కలను ఆయన ఆధ్వర్యంలో ఎమ్మార్సీ సిబ్బంది నాటారు. సిబ్బంది సురేష్, శివ, అప్పలరాజు, భాస్కర్, ప్రసాద్, మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పెన్నుల పంపిణీ



చిన్నారులకు పెన్నులు , పుస్తకాలు అందజేస్తున్న వలంటీర్ నరసింహరాజు

రాజవొమ్మంగి: మండలంలోని చినరెల్లంగిపాడు గ్రామానికి చెందిన వలంటీర్ వజ్రకాయల బాలమురళీ నరసింహరాజు స్థానిక ఎంపీపీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం పెన్నులు పుస్తకాలు అందజేశారు. నరసింహరాజు తన తల్లి ధనలక్ష్మి స్మారకార్థం పిల్లలకు బహుమతులు ఇస్తున్నట్టు తెలిపారు. అంగన్‌వాడీలో చదువుతున్న 10 మందికి, పాఠశాలలో చదువుతున్న 25 మందికి పుస్తకాలు, పలకాలు తదితర వస్తువులు ఇచ్చారు. ఉపాధ్యాయుడు లక్ష్మణ్, గ్రామ పెద్దలు శేషగిరి, శేషు తదితరులు పాల్గొన్నారు.

లాగరాయి పీహెచ్‌సీకి ప్రత్యేక గుర్తింపుపై హర్షం

రాజవొమ్మంగి: లాగరాయి పీహెచ్‌సీ నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉన్నట్టు ఢిల్లీకి చెందిన నేషనల్ హెల్త్ రీసెర్చ్ నిపుణుల బృందం ఎంపిక చేయడంపై ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, హెచ్‌డీఎస్ చైర్మన్ వెంకటలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీని సందర్శించి, వైద్యులు, సిబ్బందికి వారు అభినందనలు తెలిపారు. రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలన్నారు. మంజూరు కానున్న నిధులతో ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసుకొనే వీలు కలుగుతుందన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9676392974, 9390991099
సాక్షి



పాడేరులో స్థానికులతో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు



చిలకలగెడ్డలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు



కొర్రా గ్రామంలో శిబిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



గంగవరంలో వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులు

ప్రజల ఆరోగ్యానికి భరోసా

- వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- విస్తృతంగా వైద్య పరీక్షలు



వట్టిగెడ్డలోని వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులు



దారగడ్డలో వైద్య సేవలు పొందుతున్న గ్రామస్తులు



అంజలిశనివారంలో వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులు



ముంచంగిపుట్టులో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది



ఎటపాక వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

పాడేరు రూరల్: మండలంలోని ఇరడాపల్లిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వైద్యానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్‌లు అశ్విజ, లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు సుబ్బమ్మ, నాయకులు రాంబాబు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: చిలకలగెడ్డలోని నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వైస్ ఎంపీపీ జయవర్ధిని, ఎంపీటీసీ సభ్యురాలు మితుల, సర్పంచ్‌లు ఎం.అప్పారావు, పి.అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీడీవో శ్రీహర్షిత్, హెచ్‌ఎం సీమోను తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: కొర్రా పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు రాంబాబు, ప్రేమ, ఎంపీటీసీ విజయ, సర్పంచ్ అర్జున్, నాయకులు చిరంజీవి, గణపతిలు, హెల్త్ అసిస్టెంట్ లావరాజు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: గుమ్మరేవులలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 604 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కుమారి, వైద్యులు హిమబిందు, సర్పంచ్ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: ఆడాకులలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 305 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బడుగు రమేష్ , బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, పార్టీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెంకటరమణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గజ్జయ్యదొర, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబు, కన్వీనర్ సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, తహసీల్దార్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: కోనలోవలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 257 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు యాస్మిన్, రమేష్‌కుమార్, షమా, నాగప్రత్యూష, కన్వీనర్ మోహన్, సర్పంచ్ అర్జమ్మ, ఎంపీటీసీ వీరవెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: తంటికొండ సచివాలయ పరిధిలోని వట్టిగెడ్డలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 368 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ శుభలక్ష్మి, మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు నిర్మలదేవి, సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, వైద్యులు జాహ్నవి, లిఖిత, ఉషశ్రీ , 104 అంబులెన్స్ డీఈఓ. శ్రీనివాస్, సీడీపీవో దేవమణి, సూపర్‌వైజర్ అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 416 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైద్యాధికారి భావన, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో.శ్రీనివాసులు , వైద్యులు భావన, సాయిరతన్, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, సర్పంచ్ అక్కమ్మ, సచివాలయ కార్యదర్శి రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాకలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 500 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, కన్వీనర్లు వెంకట్, రాంబాబు, వైద్యులు విజయమనోహర్, వెన్నెల, ప్రశాంతి, గౌతమి, విష్ణుప్రియ తదితరులున్నారు.

వై.రామవరం: మండలంలోని దారగెడ్డలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 303 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: అంజలిశనివారంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 283 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, డీటీ రాజ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో రమణి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, సర్పంచ్ రాజుబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రాజుపేటలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 268 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ వి.శారద, ఎంపీటీసీ విజయలక్ష్మి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎంపీడీవో ఫణేంద్ర, కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, వైద్యులు వంశీ, ఝాన్సీ, నాయకుడు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు బాలు, ఉప సర్పంచ్ రాము పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: సుజనకోటలోని జేఏఎస్ శిబిరంలో 521 మందికి వైద్య పరీక్షలు చేశారు.వైద్యులు రమేష్, శిరీష, శ్యాంప్రసాద్, ఎంపీపీ అరిసెత సీతమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

దేవీపట్నం: దేవీపట్నం–2, ఇందుకూరు–1లో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 378 మందికి వైద్య పరీక్షలు చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో రత్నకుమారి, వైద్యాధికారులు మూర్తాజ్ వలి, శిరీష, లలితప్రియ, కీర్తివర్మ, నాయకులు బాబ్జి , సర్పంచ్ నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగప్రత్యూష



వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న జెడ్పీటీసీ బేబీరత్నం , వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ అక్కమ్మ



గుమ్మరేవులలోని శిబిరాన్ని పరిశీలించిన ఎంపీపీ కుమారి తదితరులు



రాజుపేటలోని వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు



ఇందుకూరు-1లోని శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మెరుగైన సేవలకు గుర్తింపు



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గుర్తింపు రావడం ఆనందంగా ఉందని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా సేవలందిస్తున్న లోతుగడ్డ ప్రాథమిక కేంద్రాన్ని ఢీల్లీకి చెందిన నేషనల్ హెల్త్ రిసార్ఫ్ సెంటర్ వైద బృందం ఎంపిక చేసిందన్నారు. ఎంపిక చేసిన ఆస్పత్రికి సంవత్సరానికి రూ.10 లక్షలు చొప్పున మూడేళ్ల పాటు వాటి నిర్వాహణకు అందజేస్తారన్నారు. ఆయా నిధులతో మరింత వసతులు సమకూర్చడానికి అవకాశం ఉంటుందన్నారు. మిగిలిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గుర్తింపు పొందేలా గిరిజనులకు సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

వీఆర్ పురం: ఈకేవైసీ విషయంలో మండలంలోని రైతులందరూ అశ్రద్ధ చూపకుండా ఈనెల 8వ తేదీలోగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రఘుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఇప్పటి వరకు పంటల నమోదు , పంటల బీమా, ఈకేవైసీ చేయించుకోని వారు సమీపంలోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈకేవైసీకి సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే నమోదు ప్రక్రియ జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. మండలంలో ఇప్పటివరకు మొత్తం1153 మంది రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకున్నారన్నారు.

సామాజిక భవనం పనులకు శంకుస్థాపన



కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, శివప్రసాద్

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలోని అరకు ఎంపీ నిధులతో నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాణ పనులకు నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, సర్పంచ్ సుభద్రతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ఏజెన్సీలో కమ్యూనిటీ భవనాలతో పాటు ఆర్టీసీ బస్‌షెల్టర్లతో పాటు పలు అభివృద్ధి పనులకు ఎంపీ మాధవి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ నాగమణి, ఉప సర్పంచ్ రాంబాబు, ఈఎంసీ చైర్‌పర్సన్ వసపరి ప్రసాద్, పెదవలస సర్పంచ్ వంశీకృష్ణ, నేతలు జోరంగి ప్రసాద్, అమర్, గిరిప్రసాద్, కోటేశ్వరరావు, త్రిమూర్తులు, బంగార్రాజు, పాస్టర్లు పద్మాకర్, తిమోతి, రమేష్ పాల్గొన్నారు.

గంజాయి సాగు. రవాణాకు దూరంగా ఉండాలి



గుంజివాడ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మనోజ్‌కుమార్

పెదబయలు: మండలంలోని జామిగుడ, గిన్నెలకోట పంచాయతీలోని గ్రామాల్లో ఎస్‌ఐ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రెండు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సాకిరేవు ,కొత్తూరు, జామిగుడ, కెందుగుడ, మెట్టగుడ, కొజ్జిరిగుడ, సరిగిగుడ, జడిగుడ, గబ్బర్ల, చింతలవీధి, గుంజివాడ, పిట్టలబొర్ర, చేమగెడ్డ, గబ్బరుమామిడి గ్రామాల్లో రెండు రోజుల నుంచి అవగాహన కల్పించినట్టు ఎస్‌ఐ తెలిపారు. గంజాయి పంట సాగు, రవాణా చేయడం, అమ్మడం చేయవద్దని సంప్రదాయ పంటలు పండించుకోవాలని ప్రజలకు సూచించారు. యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ప్రత్యేక పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



వాకపల్లిలో స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



జర్రకొండలో గిరిజనులకు పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బోలగొండలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

జి.మాడుగుల: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్టు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చెప్పారు. మండలంలోని నుర్మతి పంచాయతీ వాకపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో సుమారు 258 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎస్టీ కమిషన్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీలు విజయకుమారి, సన్యాసిదొర, మాలన్న, సర్పంచ్‌లు రాంబాబు, రామకృష్ణ, కొండబాబు, వైస్ సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు రామకృష్ణ, అంద్రయ్య పాల్గొన్నారు.

శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు

హుకుంపేట: నియోజకవర్గంలో శివారు గ్రామలు సైతం అభివృద్ధి బాటలో పనియస్తున్నాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని జర్రకొండ పంచాయతీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో 201 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఏజెన్సీలోని శివారు గ్రామాల్లోని అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులు చేపడుతున్నామన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, సర్పంచ్ చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు నాగలక్ష్మి, నాయకులు వెంకట్, కోటిబాబు, జన్ని సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమం

రంపచోడవరం: ప్రతి గడపకు సంక్షేమాన్ని ప్రభుత్వం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చెప్పారు. బోలగొండ సచివాలయం పరిధిలో బోలగొండ, నిమ్మలపాలెం, చుప్పరపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. బోలగొండలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. అనారోగ్యంతో ఉన్న వారికి మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు రామన్నదొర పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఎస్.సి.కె.క్రైస్ట్ చర్చి ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నేను సైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు అచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నుంచి వచ్చి రెవరెండ్ జెఫన్యా శాస్త్రి, పాస్టర్లు భూషణం, దోమమోషస్, విల్సన్, గాబ్రియేలు,మండలానికి చెందిన పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

విద్యా కమిటీ నూతన కార్యవర్గం

చింతపల్లిరూరల్: స్థానిక గురుకుల ఆశ్రమ జూనియర్ కళాశాల విద్యా కమిటీ చైర్మన్‌గా రఫీ నియమితులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.వి.రామేశ్వరం శుక్రవారం తెలిపారు. ఈ విద్య కమిటీ నియామకానికి సంభందించి పాడేరు నుంచి గురుకులం కళాశాలల కన్వీనర్ ప్రిన్సిపల్ వై.పారయ్య ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఆయన ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఎన్నిక జరిగింది. సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్య లేకుండా చర్యలు



ఏఈఈ ప్రభాకరరావుతో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లిరూరల్: విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు పాడేరు నుంచి చింతపల్లికి ప్రత్యామ్నాయ 33కేవి విద్యుత్ లైన్ నిర్మించాలని ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్(అపరేషన్)కి లేఖ అందజేసినట్టు ఎంపీపీ కోరాబు అనూషదేవి తెలిపారు. ఈపీడీసీఎల్ కార్యాలయంలో ఏఈఈ ప్రభాకరరావుతో ఆమె సమావేశమయ్యారు. ఎంపీపీ అనూషదేవి మాట్లాడుతూ అధిక వర్షాల వలన చింతపల్లి , జీకే వీధి మండలాల్లో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ఏఈఈ మాట్లాడుతూ చింతపల్లికి నర్సీపట్నం నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుందని, మధ్యలో ఎటువంటి సమస్య తలెత్తిన రెండు మండలాలకు అంతరాయం ఏర్పాడుతుందన్నారు. చింతపల్లికి పాడేరు నుంచి 33కేవీ లైన్ ఉంటే కొంతవరకు వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ విషయంపై తీర్మాణం చేసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తామని ఎంపీపీ చెప్పారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

గంగవరం: మండలంలోని మొల్లేరు గ్రామంలో రాజవరంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6లక్షల చెక్కులను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబులు బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ శుభలక్ష్మి, లక్ష్మి, రమణమ్మ ఎంపీటీసీ పద్మావతి, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ సిద్దార్ధదొర నాయకులు సత్యవతి, శ్రీనివాస్, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు రామతులసీ, గంగాదేవి, ఎంపీటీసీ కనకలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తీర్మానం

ముంచంగిపుట్టు: వనగుమ్మ పంచాయతీ కేంద్రంలోని సర్పంచ్ కిరసాని మిల్కీ ఆధ్వర్యంలోని శుక్రవారం గ్రామ సభ జరిగింది. పంచాయతీల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేలా గ్రామసభలో తీర్మానం చేస్తామన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్ :
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com